క్లుప్తంగా

అనుమతి లేని కేబుళ్లను తొలగించాలి


మాట్లాడుతున్న ఏడీఈ స్వామిరెడ్డి

వాజేడు : అనుమతి లేకుండా విద్యుత్ స్తంభాలకు ఏర్పాటు చేసిన ఇంటర్‌నెట్ కేబుల్ వైర్లను తొలగించాలని వెంకటాపురం(కె) విద్యుత్ ఏడీఇ స్వామిరెడ్డి తెలిపారు. శనివారం మండల కేంద్రంలోని సబ్‌స్టేషన్‌లో మండల పరిధిలోని ఉన్న కేబుల్ ఆపరేటర్లతో సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడారు. విద్యుత్‌శాఖ నుంచి ఎలాంటి అనుమతులు లేకుండా కరెంత్ స్తంభాలకు కట్టిన కేబుల్ వైర్లను వెంటనే తొలగించాలని సూచించారు. సమావేశంలో ఏఈ అర్షద్ అహ్మద్, తదితరులు పాల్గొన్నారు.

సుధాకర్‌రెడ్డి మరణం పేదలకు తీరని లోటు


సుధాకర్‌రెడ్డి చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న సీపీఐ నాయకులు

ములుగు రూరల్: సీపీఐ మాజీ జాతీయ ప్రధాన కార్యదర్శి సురవరం సుధాకర్‌రెడ్డి మరణం పేద బడుగు, బలహీన వర్గాలకు తీరనిలోటు అని సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి జంపాల రవీందర్ అన్నారు. శనివారం స్థానిక అంబేడ్కర్ సెంటర్‌లో సీపీఐ ఆధ్వర్యంలో సుధాకర్‌రెడ్డి చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. కార్యక్రమంలో సీపీఎం నాయకులు రత్నం రాజేందర్, ఎంఆర్‌పీఎస్ నాయకులు రవీందర్, కార్తీక్,రాజు నర్సయ్య తదితరులు ఉన్నారు.

బాధిత కుటుంబానికి పరామర్శ

ములుగు రూరల్: జగ్గన్నగూడెంలో ఇటీవ ట్రాక్టర్ ప్రమాదంలో మృతి చెందిన సీపీఎం నాయకుడు శోభన్ కుటుంబాన్ని శనివారం సీపీఎం నాయకులు పరామర్శించి సంతాపం తెలిపారు. ఈ సందర్భంగా కుటుంబసభ్యులకు క్వింటా బియ్యం అందజేశారు. ఈ సందర్భంగా నాయకులు రత్నం రాజేందర్ మాట్లాడుతూ శోభన్ మృతి పార్టీకి తీరనిలోటు అన్నారు. ఆయన కుటుంబానికి పార్టీ ఎల్లప్పుడు అండగా ఉంటుందని అన్నారు. పరామర్శించిన వారిలో రవి, రత్నం ప్రవీణ్, దేవేందర్, కొండలరావు, రమేష్ వెంకటేశ్వర్లు ఉన్నారు.

గణేశ్ మండపాల వివరాలను అందించాలి


యువకులతో మాట్లాడుతున్న ఎస్సై రాజు

వెంకటాపురం(ఎం): గణపతి నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా గణపతి మండపాలను ఏర్పాటు చేసే నిర్వాహకులు తమ వివరాలను పోలీసులకు అందించాలని స్థానిక ఎస్సై చల్ల రాజు తెలిపారు. శనివారం మండల కేంద్రంలోని చౌరస్తాలో యువకులతో మాట్లాడారు. ప్రజల, శాంతి భద్రతల పరిరక్షణ కోసం చర్యలు తీసుకుంటున్నట్లు పేర్కొన్నారు. మండపాల వద్ద సమస్యలు తలెత్తకుండా నిర్వాహకులు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.

నాటిన మొక్కలను సంరక్షించాలి


మోడల్‌స్కూల్‌లో మొక్క నాటుతున్న అటవీశాఖ అధికారులు

ములుగు రూరల్ : వనమహోత్సవం కార్యక్రమంలో భాగంగా పాఠశాల ఆవరణలో నాటిన ప్రతీ మొక్కను సంరక్షించాలని అటవీశాఖ డివిజనల్ అధికారి డోలి శంకర్ అన్నారు. శనివారం ములుగు మున్సిపాలిటీ పరిధిలోని బండారుపల్లి మోడల్ స్కూల్‌లో అటవీశాఖ ఆధ్వర్యంలో వనమహోత్సవం కార్యక్రమం నిర్వహించారు. పాఠశాల ఆవరణలో విద్యార్థులతో కలిసి మొక్కలు నాటారు. పాఠశాల ఆవరణలో 1500 పండ్ల మొక్కలు, నీడనిచ్చే మొక్కలను నాటారు. కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ దేవకి , విద్యార్థులు, అటవీశాఖ అధికారులు పాల్గొన్నారు.

మూలన పడిన ఫాగింగ్ యంత్రాలు

- ఫాగింగ్ చేయకపోవడంతో వ్యాధుల బారిన ప్రజలు
- రోడ్లపై నిలుస్తున్న మురుగునీటిలో దోమల ఆవాసం
- పట్టించుకోని గ్రామపంచాయతీ సిబ్బంది

కన్నాయిగూడెం : మండలంలో దోమల నియంత్రణ కోసం ఏర్పాటు చేసిన ఫాగింగ్ యంత్రాలు మూలకు మగ్గుతున్నాయి. వర్షాకాలం సీజన్ కావడంతో వర్షాలు భారీగా కురవడంతో గ్రామాల్లోని మురుగు గుంతల్లో, దోమలు స్వైరవిహారం చేస్తున్నాయి. వీటిని నివారించడానికి గత ప్రభుత్వం గ్రామ పంచాయతీల్లో ఫాగింగ్ యంత్రాలు వేల రూపాయలు వెచ్చించి ఏర్పాటు చేసింది. సాయంత్రం వేళలో రోడ్లపై దోమలను నివారించడానికి యంత్రంలో పెట్రోల్‌తో పాటు మరో రసాయనం పోసి మిషన్‌తో గ్రామంలోని రోడ్లపై ఫాగింగ్ చేసి దోమలను నివారించాలని ఏర్పాటు చేశారు. కానీ గ్రామపంచాయతీ అధికారులు ఈ వర్షాకాలం సీజన్ మొత్తంలో ఫాగింగ్ యంత్రాలను వాడిన దాఖలాలు లేవు. అధికారులు చొరవ తీసుకొని గ్రామాల్లో ఫాగింగ్ యంత్రాలను వినియోగంలోకి తీసుకురావాలని మండల ప్రజలు కోరుతున్నారు

మరమ్మతుకు నోచుకోని మిషన్లు

గత ప్రభుత్వం ఏర్పాటు చేసిన ఫాగింగ్ మిషన్లు మైనర్ రిపేర్ రావడంతో మూలనపడ్డాయి. నిధుల కొరత ఉండడంతో అధికారులు వాటిపై దృష్టి పెట్టడం లేదని విశ్వసనీయ సమాచారం. మండలంలో విస్తృతంగా వర్షాలు కురుస్తుండడంతో ప్రధాన, అంతర్గత రోడ్లపై మురుకినీటి కుంటలు ఏర్పడి వాటిపై దోమలు వ్యాప్తి చెందుతున్నాయి.


మండల కేంద్రంలోని గ్రామపంచాయతీ గదిలో నిరుపయోగంగా ఉన్న ఫాగింగ్ యంత్రం

వీటిని నివారించడానికి ప్రతీ రోజు ఫాగింగ్ చేస్తే దోమల నివారణను అరికట్టవచ్చు.

వ్యాధుల బారిన పడుతున్న కుటుంబాలు

వారం రోజు నుంచి మండలంలో కురుస్తున్న వర్షాలతో రోడ్లపై, ఖాళీ ప్లాట్ల వద్ద మురికి కుంటలు


ముప్పనపల్లి వద్ద రోడ్డుపై మురుగు నీరు

ఏర్పడి వాటిపై దోమలు వ్యాప్తి చెందుతున్నాయి. మండలంలోని చాలా కుటుంబాలు దోమల బారిన పడి ప్రాణాలు బాగు చేసుకోవడానికి అప్పులు చేసి మరీ ఆస్పత్రుల్లో బిల్లులు కట్టాల్సిన దుస్థితి దాపురించింది.

వినియోగంలోకి తీసుకురావాలి



మండలంలో జోరుగా వానలు పడుతుండడంతో రోడ్లపై నీరు అక్కడక్కడా నిలిచి ఉంటుంది. గడ్డి కూడా రోడ్డుకు ఇరుపక్కల పెరగడంతో వాటిపై దోమలు స్వైరవిహారం చేస్తున్నాయి. దీంతో చాలా మంది వ్యాధుల బారిన పడుతున్నారు.

– సునార్కని వెంకటయ్య, కన్నాయిగూడెం

నివారణ చర్యలు చేపడతాం



వారం రోజుల నుంచి మండలంలో వర్షాలు బాగా పడుతున్నాయి. దీంతో దోమలు వ్యాప్తి చెందుతాయని దోమల నివారణ చర్యలు చేపడుతున్నాము. బ్లీచింగ్ ఫౌడర్ చల్లడం వంటి చర్యలు చేస్తున్నాము. సమస్యను వీలైనంత త్వరలో పరిష్కరిస్తాం.

– సాజిదా బేగం, మండల ఇన్‌చార్జ్ ఎంపీడీఓ

క్షయరహిత జిల్లాగా తీర్చిదిద్దాలి

- డీఎంహెచ్‌ఓ గోపాల్‌రావు


వైద్యసిబ్బందికి సూచనలు చేస్తున్న డీఎంహెచ్‌ఓ గోపాల్‌రావు

వెంకటాపురం(ఎం): క్షయ రహిత జిల్లాగా ములుగును తీర్చిదిద్దాలని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి గోపాల్‌రావు పిలుపునిచ్చారు. జిల్లా కేంద్రంలోని డీఎంహెచ్‌ఓ కార్యాలయంలో టీబీ ముక్త భారత్ 100 రోజుల కార్యక్రమంపై శనివారం ఆయన అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా గోపాల్ రావు మాట్లాడుతూ వైద్య ఆరోగ్యశాఖ సిబ్బంది కలిసికట్టుగా సమష్టి కృషితో పనిచేసి క్షయవ్యాధి నియంత్రణలో జిల్లాను ముందు వరుసలో ఉంచాలన్నారు. విధుల పట్ల నిర్లక్ష్యం వహించే ఉద్యోగులపై శాఖాపరమైన చర్యలు ఉంటాయన్నారు. టీబీ నియంత్రణకు పీహెచ్‌సీల వైద్యాధికారులతో కలిసి నిర్దిష్టమైన ప్రణాళికలను తయారు చేసి 100 శాతం లక్ష్య సాధన దిశగా పనిచేయాలన్నారు. క్షయవ్యాధి గాలి ద్వారా ఇతరులకు తొందరగా వ్యాప్తి చెందుతుందని తెలిపారు. మధుమేహం, హెచ్‌ఐవీ బారిన పడినవారు, మద్యం, పొగ తాగేవారు, తీవ్ర పోషకాహార లోపం ఉన్నవారు, క్యాన్సర్ ఉన్న వాళ్లకు టీబీ వచ్చే అవకాశం ఉన్నందున ప్రతి ఒక్కరికీ టీబీ పరీక్షలు చేయాలని సిబ్బందిని ఆదేశించారు. అనంతరం టీబీకి నో ఎంట్రీ, టీబీ అంతం – మన పంతం అనే పోస్టర్‌ను ఆవిష్కరించారు. జిల్లా టీబీ నియంత్రణ ప్రోగ్రాం ఆఫీసర్ చంద్రకాంత్, జిల్లా అసంక్రమిక వ్యాధుల నియంత్రణ ప్రోగ్రాం అధికారి పవన్ కుమార్, డెమో సంపత్, డీపీహెచ్‌ఓ శకుంతల, సూపర్‌వైజర్ సురేష్‌బాబు, డీఈఓ నిఖిల్ యాదవ్, జిల్లా కోఆర్డినేటర్ సమ్మయ్య, పాల్గొన్నారు.

అధిక ధరలకు అమ్మితే చర్యలు


ఎరువుల దుకాణాన్ని తనిఖీ చేస్తున్న ఏఓ శైలజ

వెంకటాపురం(ఎం): ఎంఆర్‌పీ కంటే ఎరువులను అధిక ధరలకు అమ్మినట్లయితే శాఖాపరమైన చర్యలు తీసుకుంటామని స్థానిక వ్యవసాయ అధికారిణి శైలజ వ్యాపారస్తులను హెచ్చరించారు. శనివారం మండల కేంద్రంలోని ఎరువుల దుకాణాలను ఆమె తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మండలంలో ఇప్ప టి వరకు 1789 మెట్రిక్ టన్నుల యూరియాను పంపిణీ చేసినట్లు పేర్కొన్నారు.

అంగన్‌వాడీ యూనియన్ జిల్లా కమిటీ ఎన్నిక


జిల్లా కమిటీ సభ్యులు

గోవిందరావుపేట: తెలంగాణ అంగన్‌వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ సీఐటీయూ ములుగు జిల్లా నూతన కమిటీని సీఐటీయూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పి. జయలక్ష్మి, జిల్లా కార్యదర్శి రత్నం రాజేందర్ సమక్షంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షురాలిగా సరోజన, ప్రధాన కార్యదర్శిగా సమ్మక్క, కోశాధికారిగా రుద్రమదేవి, జిల్లా ఉపాధ్యక్షులుగా పద్మారాణి, వెంకటరమణ, ధనలక్ష్మి, నరసమ్మ, సహాయ కార్యదర్శులుగా పార్వతి, రుక్మిణి, లక్ష్మి, సరిత, లక్ష్మీ నరసమ్మ, కమిటీ సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.

హేమాచలక్షేత్రంలో కోలాహలం

మంగపేట: మండల పరిధిలోని మల్లూరు శ్రీ హేమాచల క్షేత్ర నర్సింహస్వామి సన్నిధిలో శనివారం భక్తుల కోలాహలం నెలకొంది. రాష్ట్రంలోని వివిధ సుదూర ప్రాంతాల నుంచే కాకుండా ఆంధ్రప్రదేశ్‌లోని పలు ప్రాంతాల నుంచి భక్తులు వందలాదిగా తరలివచ్చి ఆలయంలోని స్వయంభు లక్ష్మీనర్సింహస్వామిని దర్శించుకున్నారు. ఉదయాన్నే గుట్టపైకి చేరుకున్న భక్తులు ఆలయ సమీపంలోని పవిత్ర చింతామణి జలపాతం వద్ద పుణ్యస్నానాలు ఆచరించి హేమాచల కొండపై ఉన్న ఆలయానికి చేరుకుని లక్ష్మీనర్సింహస్వామి, ఆదిలక్ష్మి, చెంచులక్ష్మి అమ్మవార్లకు పూలు, పండ్లు, పట్టు వస్త్రాలు సమర్పించి దర్శించుకున్నారు. అలాగే స్వామివారిని మాజీ డీజీపీ గోపినాథ్‌రెడ్డి


మాజీ డీజీపీ దంపతులను స్వామివారి శేషవస్త్రంతో సత్కరిస్తున్న ఆలయ ఈఓ మహేశ్

దంపతులు దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆయన వెంట మంగపేట ఎస్సై సురేష్, శ్రీకాంత్ ఉన్నారు.

నిధులిచ్చిన మంత్రికి రుణపడి ఉంటాం


మాట్లాడుతున్న మజీద్ అధ్యక్షుడు అఫ్జల్‌పాషా

ఏటూరునాగారం: ఏటూరునాగారం మైనార్టీ కమ్యూనిటీ హాల్ కోసం రాష్ట్ర పంచాయతీరాజ్, స్త్రీ శిశు సంక్షేమ, గ్రామీణ అభివృద్ధిశాఖ మంత్రి సీతక్కకు రుణపడి ఉంటామని జామా మసీదు కమిటీ అధ్యక్షుడు సయ్యద్ అఫ్జల్‌పాషా అన్నారు. శనివారం మండల కేంద్రంలోని మజీద్‌లో ముస్లిం సభ్యులు స్వీట్లు పంపిణీ చేసి మంత్రికి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లా మండల కేంద్రంలోని ముస్లిం మైనారిటీలకు రూ.1.50 కోటితో మైనారిటీ కమ్యూనిటీ హాల్‌ను మంత్రి సీతక్క ప్రత్యేక చొరవతో మంజూరు చేశారు. ములుగు జిల్లాను అభివృద్ధి పథంలో నడిపిస్తోందని, గతంలో ఏటూరునాగారం ఈద్గా వద్ద రూ.5లక్షలతో అభివృద్ధి పనులను చేపట్టారన్నారు. మసీదుకు గోడ నిర్మాణానికి రూ.5 లక్షల మంజూరు చేశారన్నారు. కార్యక్రమంలో జామా మసీదు కమిటీ ప్రధాన కార్యదర్శి ఆరిఫ్, ఉపాధ్యక్షుడు రజాక్ కోశాధికారి సుజాయుద్దీన్(సర్కార్), ముస్లిం పెద్దలు ఖాజా, వజీద్,చాంద్, ఖలీల్, గీయ, సలీం, ఆయూబ్, వలి, సులేమాన్,అబ్దుల్లా,రిజ్వాన్, గౌస్, అన్వర్, తదితరులు పాల్గొన్నారు.

సంక్షిప్త సమాచారం


కాచి చల్లార్చిన నీటినే తాగాలి

వెంకటాపురం(కె) : కాచి చల్లార్చిన నీటినే తాగునీటిగా ఉపయోగించాలని వైద్యాధికారి మనోహర్ అన్నారు. శనివారం మండ పరిధిలోని ముత్తారంలో వైద్యశిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామస్తులకు, విద్యార్థులకు వైద్యపరీక్షలు నిర్వహించి మందులను అందజేశారు. అనంతరం గ్రా మస్తులకు సీజనల్ వ్యాధులు రాకుండా తీసుకో వాల్సిన జాగ్రత్తలపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో డీపీఎంఓ సత్యనారాయణ, హెచ్‌ఈఓ కోటిరెడ్డి, హెచ్‌ఏ మోహన్ కృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

బయ్యక్కపేటలో వైద్యశిబిరం

ఎస్ఎస్‌తాడ్వాయి : మండలంలోని బయ్యక్కపేటలో శనివారం వైద్యశిబిరం నిర్వహించారు. పల్లె దవాఖాన వైద్యాధికారి విజయ్‌కుమార్ గర్భిణీలకు, బాలింతలకు, రోగులకు వైద్యపరీక్షలు నిర్వహించారు. 55 మందిని పరీక్షించి ఉచితంగా మందులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 24 మందికి మలేరియా, 20 మందికి డెంగీ పరీక్షలు నిర్వహించామని ఎవరికీ కూడా మలేరియా, డెంగీ కేసులు నమోదు కాలేదన్నారు. జ్వరం, జలుబు, దగ్గు ఉన్నవారిని పరీక్షించామన్నారు. ప్రతి శుక్రవారం డ్రైడే పాటించి పరిసరాల పరిశుభ్రతపై అవగాహన కల్పించాలని సిబ్బందికి ఆయన సూచించారు.

అడవిపందుల దాడిలో మిర్చి నారు ధ్వంసం



ములుగు రూరల్ : మండలంలోని పొట్లాపూర్‌లో అడవి పందుల దాడిలో మిర్చినారు ధ్వంసమైన సంఘటన శనివారం జరిగింది. రాకేశ్‌రెడ్డి ఐదెకరాల సాగుకోసం మిర్చి నారు పోశాడని తెలిపారు. నారు పెరిగే సమయంలో అడవి పందులు దాడి చే యడంతో నారుమొత్తం ధ్వంసమైందని తెలిపారు. అధికారులు న్యాయం చేయాలని కోరారు.

ఎయిడ్స్‌పై అవగాహన కలిగి ఉండాలి

- అన్ని టెస్టులతో పాటు హెచ్‌ఐవీ పరీక్ష చేయించుకోవాలి
- వైఆర్‌జీ కేర్ లింక్ సంస్థ వర్కర్ కిషన్

గోవిందరావుపేట: ఎయిడ్స్‌పై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని వైఆర్‌జీ కేర్ సంస్థ లింక్ వర్కర్ టి కిషన్ అన్నారు. మండలంలోని చల్వాయి ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 8, 9, 10వ తరగతి విద్యార్థులకు శనివారం తెలంగాణ ఎయిడ్స్ కంట్రోల్ సొసైటీ ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కిషన్ మాట్లాడుతూ హెచ్‌ఐవీ నాలుగు విధాలుగా మానవులకు సోకుతుందన్నారు. సురక్షితం కాని లైంగిక సంబంధాల వల్ల, కలుషితమైన సూదుల వల్ల, పరీక్షించని రక్త మార్పిడి వల్ల, హెచ్‌ఐవీ తల్లి నుంచి పుట్టబోయే


చల్వాయి ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఎయిడ్స్‌పై అవగాహన కల్పిస్తున్న కిషన్

బిడ్డకి ఈ నాలుగు మార్గాల ద్వారానే వస్తుందని తెలిపారు. ప్రతి గర్భిణీ తప్పకుండా హెచ్‌ఐవీ పరీక్ష చేయించుకోవాలని సూచించారు. ప్రతీ ఒక్క టీబీ పేషెంట్ హెచ్‌ఐవీ పరీక్ష చేయించకోవాలన్నారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ముంపు బాధితులకు పరామర్శ


ఎర్రవాగు వరదతో పాక్షికంగా ధ్వంసమైన ఇంటిని పరిశీలిస్తున్న లక్ష్మణ్‌బాబు

మంగపేట : ఈనెల 17న కురిసిన భారీ వర్షానికి కమలాపురంలో ఎర్రవాగు వరద ఉధృతితో ముంపునకు గురైన కమలాపురంలోని ఇందిరానగర్, భగత్‌సింగ్ కాలనీకి చెందిన బాధితులను బీఆర్‌ఎస్ జిల్లా అధ్యక్షుడు కాకులమర్రి లక్ష్మణ్‌బాబు శనివారం పరామర్శించారు. వరద నీరుచేరిన ఇళ్లతో పాటు గోడలు కూలి ధ్వంసమైన పలువురు బాధితుల ఇళ్లను ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వరదముంపునకు గురై నష్టపోయిన బాధితులను ప్రభుత్వం తక్షణమే ఆర్థికంగా ఆదుకోవాలని, ఇళ్లు కోల్పోయిన నిరుపేదలందరికీ ఇందిరమ్మ గృహాలను నిర్మించి ఇవ్వాలని డిమాండ్ చేశారు. అదే విధంగా కొత్తమల్లూరులో ఇటీవల గాయపడిన నాగేంద్రబాబు, జబ్బోనిగూడెంలో ఇటీవల మృతి చెందిన జబ్బ మంగయ్య కుటుంబ భ్యులను లక్ష్మణ్‌బాబు, నియోజకవర్గ ఇన్‌చార్జ్ బడే నాగజ్యోతి పరామర్శించారు. ఆయన వెంట ఆ పార్టీ మండల అధ్యక్షుడు కుడుముల లక్ష్మీనారాయణ, పీఏసీఎస్ చైర్మన్ తోట రమేష్, వైస్ చైర్మన్ కాడబోయిన నరెందర్, మాజీ గ్రంథాలయ చైర్మన్ పోరిక గోవింద్‌నాయక్, ఏటూరునాగారం పీఏసీఎస్ చైర్మన్ కూనూరు అశోక్‌గౌడ్, జిల్లా సీనియర్ నాయకులు తాటి కృష్ణ, జిల్లా యూత్ ప్రధాన కార్యదర్శి బాడిష నాగరమేష్, తుమ్మ మల్లారెడ్డి, తదితరులు ఉన్నారు.

చిల్లర రాజకీయాలు మానుకోవాలి

మంగపేట : స్థానిక సంస్థలో రాజకీయంగా లబ్ధి పొందేందుకు బీఆర్‌ఎస్ జిల్లా అధ్యక్షుడు కాకులమర్రి లక్ష్మణ్‌బాబు చిల్లర రాజకీయాలు చేయడం మానుకోవడం మానుకోవాలని కాంగ్రెస్ మండల అధ్యక్షుడు జయరాంరెడ్డి అన్నారు. మండలకేంద్రంలో నిర్వహించిన పార్టీ అత్యవసర సమావేశంలో ఆయన మాట్లాడుతూ రైతును రాజును చేయాలన్న సంకల్పం కాంగ్రెస్ ప్రభుత్వానిది అని ఆయన అన్నారు. ఎరువుల సరఫరా, ఎగుమతి దిగుమతులు కేంద్ర ప్రభుత్వం చేస్తుందనే విషయాన్ని బీఆర్‌ఎస్ నాయకులు తెలుసుకోవాలన్నారు. ప్రకృతి వైపరీత్యంతో జరిగిన పంట నష్టంపై సంబంధిత అధికారులతో అంచనా వేయించి ప్రభుత్వానికి నివేదిక పంపిం రూ.5 కోట్లు మంత్రి సీతక్క మంజూరు


సమావేశంలో మాట్లాడుతున్న జయరాంరెడ్డి

చేయించారన్నారు. త్వరలోనే లబ్ధిదారులకు పంపిణీ కూడా చేస్తుందన్నారు. కార్యక్రమంలో ఆ పార్టీ మండల నాయకులు చాదమల్లయ్య, భగవాన్‌రెడ్డి, కారుపోతుల నర్సయ్యగౌడ్, సయ్యద్‌హుస్సేన్, చందర్లపాటి శ్రీనివాస్, రామారావు, ప్రశాంత్, నర్సింహారావు తదితరులు పాల్గొన్నారు.

బహిరంగ సభను జయప్రదం చేయాలి


గ్రామస్తులతో మాట్లాడుతున్న ఎమ్మార్పీఎస్ జిల్లా ఇన్‌చార్జ్ రమేశ్

ములుగు రూరల్ : సెప్టెంబర్ 9న దివ్యాంగుల, వయోవృద్ధుల పెన్షన్ల పెంపుపై ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో హైదరాబాద్‌లో నిర్వహించనున్న మహాగర్జన బహిరంగ సభను విజయవంతం చేయాలని ఎమ్మార్పీఎస్ జిల్లా ఇన్‌చార్జ్ చాతాళ్ల రమేశ్ అన్నారు. శనివారం మండలంలోని పంచోత్కులపల్లిలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ మేరకు పెన్షన్లను పెంచకుండా కాలయాపన చేస్తుందని అన్నారు. పెన్షన్‌పెంపు కోసం ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో చేపడుతున్న సభకు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో నాయకులు మడిపెల్లి శ్యాంబాబు, మల్లక్క, సమ్మక్క, శ్రీకాంత్, చిరంజీవి, రాజ్‌కుమార్, నితిన్, రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.

హామీలను విస్మరించిన ప్రభుత్వం

ఎస్ఎస్‌తాడ్వాయి/వెంకటాపురం(కె)/గోవిందరావుపేట : ఆరు గ్యారంటీల అబద్ధాలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను విస్మరించిందని బీజేపీ అధ్యక్షుడు సిరికొండ బలరాం, జిల్లా ఉపాధ్యక్షుడు మల్లెల రాంబాబు అన్నారు. ఎస్ఎస్ తాడ్వాయి, వెంకటాపురం(కె), గోవిందరావుపేట మండలాల్లో పలు సమస్యలపై మండల కేంద్రంలోని రెవెన్యూ కార్యాలయంలో తహసీల్దార్లు, వేణుగోపాల్, సృజన్‌కుమార్ ఆర్ఐ సాంబయ్యలకు బీజేపీ నాయకులు మెమోరాండం సమర్పించారు. మండలంలోని పలు గ్రామాల్లోని సమస్యలను అధికారులు పట్టించుకోవడం లేదన్నారు. గ్రామాల్లో సైడ్ కాల్వలు నిర్మించకపోవడంతోపాటు ఉన్న సైడ్ కాల్వలపై పరిశుభ్రత నిర్వహణ లేకపోవడంతో సీజనల్ వ్యాధులు ప్రబలే అవకాశం ఉందన్నారు. మండలంలోని పీహెచ్‌సీల పరిధిలోని వైద్యాధికారులు, సిబ్బంది ఎల్లవేళలా ప్రజలకు అందుబాటులో ఉండాలన్నారు. ఊరట్టం తూముల వాగు, మేడారం జంపన్నవాగు నుంచి ఇష్టారాజ్యంగా ఇసుక తరలిస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఆయా మండల కేంద్రాల్లో వినతిపత్రం ఇచ్చిన వారిలో బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి భర్తపురం నరేష్, కిసాన్‌మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి జంగా హన్మంతరెడ్డి, బీజేవైఎం జిల్లా ప్రధాన కార్యదర్శి మాదరి శ్రీకాంత్, మండల అధ్యక్షులు , తాళ్లపల్లి లక్ష్మణ్, ఆర్.రాజశేఖర్, మార్క సతీష్, మండల ప్రధాన కార్యదర్శి సుభాష్, కృష్ణమూర్తి, జల్లిగంపల లక్ష్మీపతి, తుమ్మ సర్వేశ్వరావు, సునీల్, కిషన్, శ్రీను, సత్యనారాయణ, దేవేందర్‌రావు, జవహర్‌లాల్, రవీందర్‌రెడ్డి, కృష్ణాకర్, సధాకర్ రెడ్డి, రమేష్, రాజు, సత్యనారాయణ, బాబు రావు, భాను, రవిందర్, రవి శంకర్ ఉన్నారు.


గోవిందరావుపేట : తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేస్తున్న బీజేపీ నాయకులు


ఎస్ఎస్‌తాడ్వాయి : ఆర్ఐ సాంబయ్యకు మెమోరాండం సమర్పిస్తున్న నాయకులు


వెంకటాపురం(కె) లో..

రైతులకు బోనస్ చెల్లించాలి

గోవిందరావుపేట : రబీలో రైతులు పండించిన ధాన్యానికి బోనస్ డబ్బులు వెంటనే రైతుల ఖాతాలో జమ చేయాలని సీపీఎం మండల కార్యదర్శి సోమ మల్లారెడ్డి అన్నారు. మండల పరిధిలోని పస్రా పార్టీ కార్యాలయంలో గుండు రామస్వామి అధ్యక్షతన నిర్వహించిన ముఖ్య కార్యకర్తల సమావేశానికి ముఖ్య అతిథిగా మల్లారెడ్డి హాజరై మాట్లాడారు. తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం రైతు ప్రభుత్వం అని చెబుతూ రైతాంగం సమస్యలు పరిష్కరించడంలో పూర్తిగా విఫలమైందన్నారు. ఖరీఫ్ సీజన్ ప్రారంభమై రెండు నెలలు దాటినా రబీ సీజన్ బోనస్ డబ్బులు నేటి వరకు చెల్లించలేదని అన్నారు. ఈ సమావేశంలో గొంది రాజేష్, ఆగిరెడ్డి, నాగరాజు,కృష్ణారావు, సూర్యనారాయణ, సదానందం, కోటేశ్వరరావు, లెనిన్, ఐలయ్య, తదితరులు పాల్గొన్నారు.

రోడ్లపై నిలిపిన లారీలను సీజ్ చేయాలి

ఏటూరునాగారం: ఇసుక లారీలతో రోడ్లపై నిత్యం ప్రమాదాలు జరుగుతున్నాయని, రోడ్లపై ఇసుక లారీలను నిలిపితే వాటిని సీజ్ చేయాలని సీపీఎం జిల్లా కార్యదర్శి బీరెడ్డి సాంబశివ అన్నారు. శనివారం మండల కేంద్రంలో సాంబశివతో పాటు సీపీఎం బృందం, ఎస్ఎఫ్ఐ నాయకులు ఏఎస్పీ శివం ఉపాధ్యాయకు వినతిపత్రాన్ని సమర్పించి


ఏఎస్పీకి వినతిపత్రం సమర్పిస్తున్న సీపీఎం, ఎస్ఎఫ్ఐ నాయకులు

సమస్యలను వివరించారు. జిల్లాలోని వాజేడు, వెంకటాపురం(కె), మంగపేట, ఏటూరునాగారం మండలాల్లోని ఆయా ప్రాంతాల్లో కాంట్రాక్టర్లు ఇసుక ర్యాంపులను ఏర్పాటు చేసి విచ్చలవిడిగా ఇసుక రవాణా చేపడుతున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు గ్యానం వాసు, దావూద్, కొప్పుల రఘుపతి, జిల్లా కమిటీ సభ్యులు తోకల రవి కృష్ణ బాబు, దేవయ్య, ఎల్పి ముత్యాలు, నరేష్, స్వామి, నరసింగరావు, రవితేజ ధనుష్ తదితరులు పాల్గొన్నారు.